# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 83 | వరంగల్ | మంగళవారం, 09 డిసెంబర్ 2025 | పేజీలు : 03



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745








## హైదరాబాద్ దేశ ఆర్థిక వ్యవస్థకు

# మూలస్తంభం

- ఐటీ, ఇన్నోవేషన్, ఫార్మా, ఏరోస్పేస్ టెక్నాలజీలకు కేంద్రం
- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీనిపెంచేందుకు కలసికట్టుగా కృషి
- రాష్ట్రాల సహకారంతోనే వికసిత భారత్ కల సాకారం
- ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరణ
- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :**

హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఐటీ హబ్గా, ఇన్నొవేషన్ కారిడార్గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 2047 నాటికి మన దేశం వికసిత భారత్గా వెలుగొందాలని తరచూ ప్రధాని మోదీ పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల సహకారంతోనే ఈ కల సాకారమవుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనేక విషయాలపై మాట్లాడారు. హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయని అన్నారు. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది. పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, వడివడిగా మౌలికవసతుల కల్పన, రైతుల సంక్షేమం, స్టార్టప్స్ కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో ముమ్మందుకు సాగిపోతోందన్నారు. పరిశ్రమలను, స్టార్టప్స్ ను, టాలెంట్ ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. 2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్', 'మేకిన్ ఇండియా' ద్వారా భారత్ మొబైల్ ఫోన్ల తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరించింది. 2014లో రెండు యూనిట్లు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా 300 యూనిట్లకు పెరిగింది. రక్షణ రంగం ఎగుమతులు 2013-14లో రూ.686 కోట్లు ఉండగా, ఇప్పుడు 34 రెట్లు పెరిగి ఏకంగా రూ.23,622 కోట్లకు ఎగబాకాయి. ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు 2014లో 74 ఉండగా, ఇప్పుడు అది రెట్టింపై 160కి పెరిగాయి. 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పన్నుల, గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల రూపంలో రూ.10 లక్షల కోట్లకు పైగా నిధులను అందించింది. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.1.5 లక్షల కోట్లు కేటాయించి, కారిడార్లు, రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారులు, ఎకనామిక్ కారిడార్లను కేంద్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. రైల్వే కొత్త లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్ పనులు, ఎలక్ట్రిఫికేషన్, సిగ్నలింగ్ వంటి పనుల కోసం రూ.32 వేల కోట్లు కేటాయించింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణలో రూ.2,500 కోట్లతో 42 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది. రూ.521 కోట్లతో కాజీపేటలో రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తొలి దశ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. వరంగల్ లో పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్కు ద్వారా లక్ష మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. రూ.2300 కోట్లతో జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ ను అభివృద్ధి చేస్తున్నాం. ఎయిమ్స్ బీబీనగర్, ఐఐటీ హైదరాబాద్, డీఆర్ డీవో, హెచ్ఏఎల్, బీడీఎల్, మిదాని వంటి ప్రతిష్టాత్మకమైన సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయి. ఇవన్నీ కూడా తెలంగాణను దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రస్తుతం దేశంలోనే నాలుగో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. ఈ సదస్సు ద్వారా తెలంగాణకు ముఖ్యంగా హైదరాబాద్ కు మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.




## పల్లె ప్రచారంలో

# అత్తాకోడళ్ల జోరు!

3

- రాయపర్తి, పెద్ద వంగరలో యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి పర్యటన
- అభివృద్ధి చేసే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి



## అవినీతి రహిత సమాజమే

# మనందరి లక్ష్యం

- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్




3 లో



# ఎన్నికల ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలి

- **హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** ఎన్నికల నిర్వహణకి సంబందించిన ప్రతీ ప్రక్రియ రాష్ట్ర ఎన్నికల సంఘ నియమ నిబంధనలకు అనుగుణంగా జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి మండలాలలో సోమవారం కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఎంపీడీఓ కార్యాలయలను సందర్శించి నామినేషన్ స్క్రూట్ని ప్రక్రియను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్, సీసీ కెమెరాల ఏర్పాటు గురించి పలు సూచనలను ఇచ్చారు. కొడకండ్ల మండలంలోని Sc బాలుర, బాలికల హాస్టల్ ని ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేసి పరిసరాలను, వంటగదిని పరిశీలించారు. ఎప్పటికప్పుడు శానిటేషన్ చేపించాలని, తాజా కూరగాయలను, నాణ్యమైన వంట సరుకులను మాత్రమే వాడాలని సూచించారు. చలికాలం సందర్భంగా విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు, తహసీల్దార్ లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.




# అవినీతి రహిత సమాజమే మనందరి లక్ష్యం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** అవినీతి రహిత సమాజం ఏర్పాటు చేయడం మన అందరి లక్ష్యమని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. అవినీతి వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని పోలీస్ కమిషనర్ జండా ఊపి ప్రారంభించారు. హనుమకొండ జూనియర్ కళాశాల నుండి అశోక సెంటర్ వరకు నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీలో విద్యార్థులతో పాటు, స్వచ్ఛంద సంస్థలకు సభ్యులు, ఏసీబీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. అవినీతిని నిర్మూలించడంతో దేశాభివృద్ధి జరుగుతుందని, భవిష్యత్తులో అవినీతి నిర్మూలనలో విద్యార్థి, యువత పాత్ర చాలా కీలకమన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని సీపీ తెలిపారు. ఏసీబీ డి.ఎస్పీ సాంబయ్య. ఇన్స్ స్పెక్టర్ రాజు ఇతర ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.



# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమీతి (TRVS) జనగామ జిల్లా అధ్యక్షులు రావుల సత్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పులి సోమరాములు, మండల నాయకులు మద్దికుంట్ల స్వామి, డిండిగాలా వెంకన్న, గాధరి యాదగిరి, యాకయ్య, శివరాత్రి వెంకటేష్, స్వర్ణ, గాధరి శోభ, నర్సయ్య పాల్గొన్నారు.

### శ్రీగౌరీ గోశాల ఉపాధ్యాక్షుడిగా

# కుమారస్వామి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మండల కేంద్రలోని శ్రీ గౌరీ గోశాల ఉపాధ్యక్షుడిగా ఒర్రె కుమారస్వామి ని నియమించినట్లుగా గోశాల అధ్యక్షురాలు దేవగిరి విజయ లక్ష్మి తెలియజేశారు. గోశాల అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తానని ఆయన తెలిపారు. కుమారస్వామికి పలువురు స్థానికులు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.






# బమ్మెర కవి భుజేందర్ కు ఘన సన్మానం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** సూర్యాపేట పట్టణంలో అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన సాహితీ వసంతోత్సవం 159వ జాతీయ శతాధికా కవి సమ్మేళనం శ్రీశ్రీ కళావేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు శ్రీ పోతుగంటి వీరాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీశ్రీ కళావేదిక వారి ఆహ్వానం మేరకు జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన సామాజిక కవి, శ్రీ పోతన సాహిత్య కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యపు భుజేందర్ జాతీయస్థాయి కవి సమ్మేళనంలో పాల్గొని నవ సమాజ నిర్మాణానికై నే వెలుగు రేఖనై పల్లవిస్తాను! అనే శీర్షికతో కవిత గానం చేయగా ఈ సందర్భంగా శ్రీ శ్రీ కళావేదిక నిర్వాహకులు భుజేందర్ ను శాలువా,పూలదండ, తలపాగా తో ఘనంగా సన్మానించి జ్ఞాపిక ,ప్రశంసా పత్రమును అందించి ఘనంగా సత్కరించారు.భుజేందర్ ను కవులు కళాకారులు, బమ్మెర గ్రామ ప్రజలు భుజేందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ సీఈవో కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**పాలకుర్తి వాణి, హనుమకొండ:** పాఠశాల స్థాయిలో విద్యార్థులు సమతుల, ఆహారం సరైన పోషక ఆహారం తీసుకోవడం వలన పూర్తి ఆరోగ్యంగా ఉంటాడని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మితమవుతుందని ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం అవుతుందని డాక్టర్ అలేఖ్య అన్నారు . స్కూల్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ధర్మసాగర్ మండలం సాయి పేట ప్రభుత్వ హైస్కూల్లో హెల్త్ క్యాంప్ నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. పరీక్షలలో మార్పులు గమనించిన విద్యార్థులను ఉన్నత స్థాయి వైద్య పరీక్షల కోసం రెఫర్ చేశారు. చేసి మందులు పంపిణీ చేశారు.ఎం పి హెచ్ ఎ రమాదేవి, అంజమ్మ, హెచ్ఎం పద్మావతి పాల్గొన్నారు.

పాలకుర్తి వాణి

3

epaper.palakurthivani.com

మన పల్లె.. మన ముచ్చట్లు | మంగళవారం, 09 డిసెంబర్ 2025




# పల్లె ప్రచారంలో అత్తాకోడళ్ల జోరు!

- రాయపర్తి, పెద్ద వంగరలో యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి పర్యటన
- అభివృద్ధి చేసే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి




**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో సర్పంచి ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. పెద్దవంగర గ్రామంలో సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రచార వేడి మరింత స్పీడుగా మారింది. కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. పెద్ద వంగర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముద్దసాని పారిజాతం సురేష్, అవుతాపురం గ్రామంలో తోటకూరి శ్రీనివాస్ కు మద్దతుగా ఝాన్సీరెడ్డి ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలను ప్రత్యక్షంగా కలిసి మాట్లాడుతూ.. పెద్దవంగర అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాల్సిన అవసరాన్ని ఆమె బలంగా వివరించారు.



రాయపర్తి మండలం బురన్ పల్లి, జయరామ్ తండాలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బురన్ పల్లి గ్రామంలో ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకున్న ఎంఎల్ఏ యశస్విని రెడ్డి గ్రామాభివృద్ధి దిశగా కృషి చేయగలిగే సమర్థ నాయకులు కాంగ్రెస్ అభ్యర్థులేనని పేర్కొన్నారు. పాన్య నాయక్ తండాను ఎమ్మెల్యే సందర్శించి కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి గట్టి పిలుపునిచ్చారు. కాట్రపల్లిలో అభ్యర్థులు ప్రజల కోసం కష్టపడి పనిచేసిన నాయకులను అభినందించారు. గ్రామం మరింత అభివృద్ధి దిశగా సాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్థులను కోరారు. పెద్దవంగర మండలంలో ఉప్పెర గూడెం, అవుతాపురం, రాజమంసింగ్ తండా, పోచంపల్లి గ్రామాల్లో కూడా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రచారం చేపట్టారు.



## భాజపా ఇంటింటా ప్రచారం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తిలో బిజెపి సర్పంచ్ అభ్యర్థి మానస నిరంజన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ప్రచారం చేపట్టారు. రాజీవ్ చౌరస్తాలో వ్యాపారులను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మారం రవికుమార్, జిల్లా నాయకులు నిరంజన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్ , మండల నాయకులు శంకర్, శ్రీను, మచ్చ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వంత నిధులతో మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి కృషి



**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘనపూర్:** ప్రజాసేవే తన జీవిత లక్ష్యమని, అధికారమున్నా లేకున్నా గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అని తిమ్మంపేట గ్రామానికి చెందిన యువ సామాజికవేత్త నూకల మల్లేశ్, చైతన్య ప్రకటించారు. రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనకు సర్పంచ్‌గా అవకాశం ఇస్తే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ప్రజలను అన్నారు. గ్రామంలోని పురాతన మల్లికార్జున స్వామి దేవాలయాన్ని ఏ ప్రభుత్వ నిధులు లేకుండా, పూర్తిగా తన స్వంత ఖర్చులతో అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా చైతన్య ఇప్పటికే తన సేవాభావాన్ని చాటుకున్నారు. ఆలయ ప్రాంగణ శుద్ధి, రంగులు, విద్యుత్ సదుపాయాలు, భక్తులకు తాగునీటి వసతి వంటి అనేక పనులు ఆయన స్వయంగా నిధులు సమకూర్చి పూర్తి చేయించారు. ఈ సందర్భంగా చైతన్య మల్లేష్ మాట్లాడుతూ "అధికారం కోసం కాదు... ప్రజల కోసం పని చేయాలనే తపన నాలో ఉంది. అవకాశం ఇస్తే ప్రతి ఇంటి సమస్యను నా సమస్యగా భావించి పరిష్కరిస్తాను" అని అన్నారు.



## రాయపర్తిలో కాంగ్రెస్ ప్రచారానికి ఊపు

**పాలకుర్తి వాణి, రాయపర్తి :** సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం వేగంగా సాగుతోంది. ఈ క్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి శివరంపురం, వెంకటేశ్వరపల్లి, సన్నూరు, జయరామ్ తండా, కొండాపురం గ్రామాలను వరుసగా సందర్శించి పార్టీ అభ్యర్థుల విజయం కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులను ప్రత్యక్షంగా కలుసుకున్న ఎమ్మెల్యే గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, సంక్షేమ పథకాల సమర్థ అమలు కోసం కాంగ్రెస్ అభ్యర్థులే సరైన నాయకులని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు తమ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ పర్యటనలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాలు, యువజన శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారానికి ఉత్సాహాన్ని తెచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మంచి ప్రజా మద్దతు లభిస్తున్నదని పార్టీ శ్రేణులు నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నాయి.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341